ప్రజాశక్తి

ఆదివారం 2 జూన్ 2024   8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఎవరి జోష్ వారిది

- జాతీయ సర్వేలతో టిడిపి ఖుషీ
- స్థానిక ఏజెన్సీల అంచనాలపై వైసిపిలో ఉత్సాహం
- ఎగ్జిట్ పోల్ ఫలితాలపై రెండు పార్టీలలో అయోమయం



పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం చిగురుపాడులో డ్రెయినేజీ పక్కనే ఓటరు క్యూ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ చివరి దశ కూడా ముగియడంతో శనివారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్ పోల్స్‌పై ప్రధాన రాజకీయ పార్టీల్లో అయోమయం నెలకొంది. ప్రజల్లో ఆసక్తి ఏర్పడింది. ఎగ్జిట్ పోల్స్ కోసం గుంటూరు, పల్నాడు జిల్లాల ప్రజలు శనివారం సాయంత్రం టివీలకు అతుక్కుపోయారు. ఇవిఎంలలో నిక్షిప్తమైన ఓటర్ల మనోగతం ద్వారా ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్‌లో ఒక్కో సంస్థ ఒక్కో విధంగా సర్వే వివరాలు ప్రకటించారు. ఐదారు సంస్థలు మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తుందని అంచనా వేయగా జాతీయ మీడియా సంస్థలు, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సర్వే ఏజెన్సీలు కొన్ని ఎన్‌డిఏ కూటమి అధికారం లోకి వస్తుందని స్పష్టం చేశాయి. దీంతో టిడిపి, వైసిపిలో అయోమయం నెలకొంది. ఈ సర్వేలను పరిశీలిస్తే గుంటూరు, పల్నాడు జిల్లాలో టిడిపికి 10 అసెంబ్లీ స్థానాలు, వైసిపికి 4 అసెంబ్లీ స్థానాలు దక్కుతాయని ఎబివి సీ ఓటర్, రైస్, పయనీర్, టు డేస్ చాణక్య సంస్థల వారు అంచనా వేశారు. కెకె సంస్థ వెల్లడించిన రిపోర్టు ప్రకారం రెండు జిల్లాల్లో ఒక్క సీటుకూడా వైసిపి గెలవబోదని టిడిపి మొత్తం 14 స్థానాలు, రెండు ఎంపీ సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. పార్థాదాస్, ఆరా, వీర్యాప్, మనమథ్, ఆత్మసాక్షి, రేస్, పోల్ స్ట్రాటజీ తదితర సంస్థల అంచనాల ప్రకారం వైసిపి 7, టిడిపి 6, జనసేన ఒకటి గెలుస్తాయని అంచనావేశారు. వ్ర్యాప్ సంస్థ టిడిపికి మంగళగిరి మాత్రమే గెలిచే అవకాశం ఉందని, మిగతా 13 స్థానాలు వైసిపికి దక్కుతాయని అంచనావేశారు. జిల్లాలో టిడిపికి రెండు ఎంపి సీట్లు వస్తాయని కొన్ని సంస్థలు అంచనా వేయగా గుంటూరు టిడిపికి, నర్సరావుపేట వైసిపికి వస్తుందని వైసిపికి అనుకూలంగా వచ్చిన సర్వేల్లో వెల్లడయింది. మొత్తం మీద ప్రభుత్వ వ్యతిరేక ఓటు బాగా పనిచేసిందని టిడిపి నేతలు వ్యాఖ్యానిస్తుండగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమపథకాలు వైసిపికి బాగా ఉపయోగ పడ్డాయని, తమ పార్టీకి మహిళల ఓటింగ్ నిశ్శబ్దంగా బాగా పడిందని వైసిపి నాయకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2014 ఎన్నికల్లో టిడిపి 12 అసెంబ్లీ స్థానాలతో పాటు మూడు లోక్‌సభ స్థానాలు దక్కాయి. వైసిపికి కేవలం ఐదు అసెంబ్లీ స్థానాలు దక్కాయి. 2019 ఎన్నికల్లో బిజెపి, జనసేనతో తెగదెంపులు చేసుకుని టిడిపి ఒంటరిగా పోటీ చేయడం, ప్రభుత్వ వ్యతిరేక ఓటు తీవ్రంగా ఉండటం వల్ల ఉమ్మడి జిల్లాలో టిడిపికి గుంటూరు పశ్చిమ, రేపల్లే స్థానాలు మాత్రమే దక్కాయి. వైసిపికి అనూహ్య విజయం దక్కింది. 2019 ఎన్నికల్లో 49.5 శాతం ఓట్లతో వైసిపికి ఏకంగా 15 అసెంబ్లీ స్థానాలు, నరసరావుపేట, బాపట్ల లోక్‌సభ స్థానాలు దక్కాయి. భారీ క్రాస్ ఓటింగ్ వల్ల టిడిపి గుంటూరు ఎంపి స్థానాన్ని గత ఎన్నికల్లో నిలబెట్టుకుంది. ఈసారి మహిళల ఓట్లు కీలకంగా మారాయి. వైసిపి వారు మహిళల ఓట్లు తమకే ఎక్కువగా వచ్చాయని భావిస్తుండగా టిడిపి వారు ప్రభుత్వంకు మహిళలు బాగా వ్యతిరేకం గాఉన్నారని తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



వర్సిటీ వద్ద మీడియాతో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్‌పి

ఓట్ల లెక్కింపునకు పక్కా ఏర్పాట్లు

- జిల్లాలో 144 సెక్షన్ అమలు
- ర్యాలీలకు అనుమతిలేదు
- జిల్లా కలెక్టర్, ఎస్‌పి వెల్లడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఓట్ల లెక్కింపునకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటరులో వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్‌పి తూషార్ డూడీ తో కలసి మాట్లాడారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు యూనివర్సిటీలోని ఐదు భవనాల్లో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 30 మంది అభ్యర్థులు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 132 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నార న్నారన్నారు. ఓట్ల లెక్కింపు ఆచార్యనాగార్జున యూని వర్సిటీలోని ఐదు విభాగాలలో జరుగుతుందన్నారు. ఆచార్యా నాగార్జున యూని వర్శిటీలోని ఆర్కిటెక్చర్ ప్లానింగ్ కాలేజీ విభాగంలో తాడికొండ, సివిల్ అండ్ మెకానికల్ విభాగంలో మంగళగిరి, తెనాలి, ప్రత్తిపాడు, థర్మల్ సైన్స్ ల్యాబ్ బ్లాక్ లో పొన్నూరు , ఈసిఇ మరియు ఈఈఈ బ్లాక్ లోగుంటూరు తూర్పు , గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

ప్రతి కౌంటింగ్ హాల్‌లో అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్ ,పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 14 టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు సెంట్రల్ బ్లాక్ లో 14 టేబుళ్ళు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈవీఎంలు,

2 లో

భయం గుప్పిట్లో పల్నాడు నేతలు

ప్రజాశక్తి - మాచర్ల

ఎన్నికల ఫలితాల వెల్లడికి సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో టిడిపి, వైసిపికి చెందిన కీలక నేతలు కంగారు పడుతున్నారు. ఏ పార్టీ గెలిస్తే ప్రత్యర్థి పార్టీలోని కీలక నేతలపై దాడులు జరిగే అవకాశం ఉందని ప్రచారం ఉంది. ఈ అంశంపై ఇప్పటికే నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో పల్నాడు జిల్లా వ్యాప్తంగా అదనపు బలగాలు మొహరించాయి. మాచర్ల నియోజకవర్గంలో ఈనెల 13న జరిగిన పోలింగ్ సందర్భంగా పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయి. వైసిపి,టిడిపి మధ్య జరిగిన దాడులలో కొంత మంది తలలుపగిలాయి. ఈవిఎంలు ధ్వంసం అయ్యాయి. రక్తసిక్తంతో ఎన్నికలు ముగిసాయి. ఇరు పార్టీలకు చెందిన వారు తమ పార్టీలకు చెందిన నేతలను గెలిపించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డి ప్రాణాలను సైతం పణంగా పెట్టారు. అన్ని గొడవలు జరుగుతున్నా, టివిలు, ఛానళ్ళు ఘోషిస్తున్నా ఓటర్లు మాత్రం చైతన్యంతో తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఏ మాత్రం భయపడకుండా అత్యధిక పోలింగ్ శాతం నమోదు చేశారు. అత్యధికంగా పోలింగ్ నమోదు కావటానికి ఓటర్లు పట్టుదలతో ఓటు వినియోగించుకోవటం ఎవరికి అనుకూలమో, ఎవరికి వ్యతిరేకమో అర్థం కాక రాజకీయ పార్టీల నేతలు తలలు పట్టుకున్నారు. గత 5 ఏళ్ళలో పాలక పక్షంలో ఉన్న పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకోని ప్రతి పక్ష పార్టీలపై నేతలపై దమనకాండ సాగించిందని, నాయకులను అధికార యంత్రాంగ బలంతో వెంటాడి, వేటాడినారని, ఈ దమన కాండకు వ్యతిరేకంగా ప్రజాతీర్పు ఉంటుందని ప్రతిపక్షనేతలు చెబుతున్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు చేర్చి వారికి ఎంతో మేలు చేయటంతో వారు మాకు ఓట్లు వేశారని పాలకపార్టీ నేతలు అంటున్నారు. ఏది, ఏమైనా గడిచిన 5 ఏళ్ళలో ప్రతి పక్షనాయకులు ప్రధాన పార్టీ నేతలతో పాటు, ద్వితీయ శ్రేణి నాయకులు, క్రియాశీలక నాయకులను వారు వెంటాడతారని భయం టిడిపి నాయకులను వెంటాడు

2 లో



సత్తెనపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ లత్కర్ శ్రీకేష్ బాలాజీ, వేదికపైన ఎస్‌పి మల్లికా గర్గ్

శాంతి,భద్రతలకు భంగం కల్గించొద్దు

- అల్లర్లు జరగకుండా 3 వేల మంది పోలీస్ బలగాల మోహరింపు

పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ బాలాజీ

- పోలీసులు ఎవ్వరినీ లెక్క చేయాల్సిన పనిలేదు : ఎస్పీ మల్లికా గార్గ్

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శాంతి భద్రతలకు భగ్నం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ లత్కర్ శ్రీకేష్ బాలాజీ హెచ్చరించారు. సత్తెనపల్లి పట్టణంలో పల్నాడు జిల్లా ఎస్పి మల్లికా గార్గ్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ శనివారము పాల్గొన్నారు. నరసరావుపేట చెక్ పోస్ట్ సెంటర్ నుండి తాలూకా సెంటర్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు . అనంతరం తాలూకా సెంటర్లో ప్రజల ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి చేటు

2లో

పోలీస్ యాక్ట్‌తో కిటకిటలాడిన వ్యాపార సంస్థలు

ప్రజాశక్తి- మాచర్ల

ఆదివారం నుండి బుధవారం వరకు 144 సెక్షన్‌తో పాటు 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉన్నందున వ్యాపారాలు నిర్వహించవద్దని పోలీసులు హెచ్చరికలు చేస్తుండటంతో శనివారం వ్యాపార సముదాయలన్ని కిటకిటలాడాయి. 4 రోజులకు కావాలసిన సరుకులును కోనుగోలు చేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు మార్కెట్లో కనిపించారు. కూరగాయల మార్కెట్ కిటకిటలాడుతూ కనిపించింది. చిరు వ్యాపారులు ఏ రోజు వ్యాపారం చేసుకుంటే ఆ రోజే తమకు జీవనం సాగుతుందని, ఈ ఎన్నికల గొడవలు మమ్మల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు శాఖ అధికారులు గతంలోనే గొడవలకు కారకులైన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తే నేడు ఈ పరిస్థితులు రావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరో చేసిన తప్పులకు మేము ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలు, కూరగాయాలు, మెడికల్, హస్పిటల్స్‌కి వెళ్ళే వారికి కొంత వెసులు బాటు కల్పించాలని తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వాటి వరకు వెసులుబాటు ఉంటుందన్నారు. అత్యవసర సేవలకు ఇబ్బందులుండవని తహశీల్దార్ తెలిపారు.



కౌంటింగ్ సందర్భంగా దుకాణాలు బంద్ అని కొనుగోళ్లు చేస్తున్న వినియోగదారులు



నత్య ప్రదర్శనలో వెంకటలక్ష్మి నత్య బృందం

ఆకట్టుకున్న నత్య ప్రదర్శన

ప్రజాశక్తి తెనాలి

స్థానిక బోస్ రోడ్ లోని చిట్టి ఆంజనేయ స్వామి ఆలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలలో హనుమాన్ చాలీసా నత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. పట్టణానికి చెందిన నాట్యాచారిణి ఎ. వెంకటలక్ష్మి శిష్య బందం రికార్డ్ స్థాయిలో 100 మంది కలిసి చేసిన నత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. నత్య ప్రదర్శనను వెంకటలక్ష్మి పర్యవేక్షించారు. ఉత్సవాలకు ప్రత్యేక శోభను అందించేలా చిన్నారులు ప్రదర్శన ఉందని ఆలయ కమిటీ నత్య బందాన్ని ప్రత్యేకంగా అభినందించింది.



1500 మందికి అన్నదానం

ప్రజాశక్తి - పొన్నూరు

హనుమత్ జయంతి సందర్భంగా శనివారం కొండమూది గ్రామంలో పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో స్థానిక శ్రీ వెంకటేశ్వర భవన్ నిర్వహకులు అంబటి వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం 1500 మందికి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆకలితో దప్పులతో ఉన్న అన్నార్తులకు మనకు ఉన్నంతలో పట్టెడు అన్నం పెట్టడం మానవత్వం అనిపించుకుంటుందని తెలియజేశారు. దానాల్లో అన్నదానం ప్రధానమైందని, సృష్టిలో మానవులకు ఇంతకు మించిన అదృష్టం ఏది ఉండదని తెలిపారు. ప్రపంచ శాంతి తో పాటు, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అధికారంలో రావాలని పోలేరమ్మ తల్లి అమ్మవారిని ప్రార్థించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో కొండమూది పరిసర గ్రామాలలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో ధూళిపాళ్ల దంపతులు

ప్రజాశక్తి - పొన్నూరు

హనుమత్ జయంతి సందర్భంగా చింతలపూడిలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఆయన సతీమణి జ్యోతిర్మయి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శ్రీ వీరాంజనేయ స్వామికి తమలపాకుల పూజ, పంచామత అభిషేక సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ స్వామివారికి హనుమత్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి విచ్చేసిన భక్తు లను అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో చింతలపూడి పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఓట్ల లెక్కింపునకు పక్కా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు 1075 ఉద్యోగులకు శిక్షణ ఇచ్చామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి జూన్ మూడవ తేదిన రెండవ ర్యాండమైజేషన్ చేసి అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించి రెండవ విడత శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదిన రిటర్నింగ్ అధికారులు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన కౌంటింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ చేసి టేబుళ్ళు కేటాయించటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ, ఏర్పాట్లపై పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియచేయటం జరిగిందని, ప్రతి కౌంటింగ్ టేబుల్ కు అభ్యర్థులు ఒక ఏజెంట్ ను నియమించుకోవచ్చన్నారు. ఇప్పటికే అభ్యర్థులందరూ కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవటం జరిగిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటు చేసి సీసీ కెమెరాల లైవ్ ఫీడ్ ను డైక్ మెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి పరిశీలించుకోవటం జరుగుతుందని, ఫిజికల్ గా కూడా అభ్యర్థులు స్ట్రాంగ్ రూం లను పరిశీలించుకునే అవకాశం కల్పించటం జరిగిందన్నారు. కౌంటింగ్ కు ముందు రోజు నుంచే జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జూన్ 3 సాయంత్రం నుంచే మద్యం అమ్మకాలు, బాణాసంచా అమ్మకాలు నిలిపివేశామన్నారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహించరాదని అభ్యర్థులకు ఇప్పటికే స్పష్టంగా తెలియచేయటం జరిగిందన్నారు. పోలింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వటం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రం వద్ద నిర్దేశించిన ప్రాంతాల్లోనే వాహనాలను నిలిపి సంబంధిత కౌంటింగ్ కేంద్రానికి ఏజెంట్లు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పార్కింగ్, కౌంటింగ్ హాల్స్ కు చేరుకునే మార్గాలను తెలియచేస్తూ బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్ లోకి పోటీలో ఉన్న అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది మెబైల్ ఫోన్లు అనుమతించరని , కౌంటింగ్ హాల్స్ వెలుపల మొబైల్ ఫోన్లు ఉంచటానికి ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్ లోకి పెన్ను, పేపరు మాత్రమే అనుమతించటం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు నేపథ్యంలో 2500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రీ కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా శనివారం మధ్యాహ్నం నుంచే సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లు, మొబైల్ పార్టీలు, క్యూఆర్టీ టీంలు కొనసాగుతాయన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి పాస్ ఉన్నవారిని మాత్రమే అనుమతించటం జరుగుతుందని, ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి వచ్చే జాతీయ రహదారిసర్వీస్ రోడ్డు వద్దే వాహనాలను తనిఖీ చేసి ఒక డ్రైవరు తో పాటు పాసులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించటం జరుగుతుందన్నారు. పాసులు లేని వారిని వాహనాల్లోను అనుమతించరని, వాహనాలను నిర్దేశించిన ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి జిల్లాలో 115 పికెట్ పాయింట్లు, 70 మొబైల్ పార్టీలు, 56 చెక్ పోస్టులు , 28 క్యూఆర్టీ టీంలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు, స్ట్రైకింగ్ ఫోర్సు, రిజర్వు ఫోర్సు సిద్ధం చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 144 సెక్షన్, 30 యాక్ట్ అమలు జరిగిందని, డ్రై డే కూడ డిక్లైర్ చేయటం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు నిర్వహించరాదన్నారు.



సత్తెనపల్లిలో ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పి తదితరులు

శాంతి,భద్రతలకు భంగం కల్గించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా జిల్లా 3 వేలమంది పోలీసు బలగాలను మోహరించామని వెల్లడించారు. పల్నాడు జిల్లా లో కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ మాట్లాడుతూ గొడవల్లో తలదూర్చి భవిష్యత్తు నాసనం చేసుకోవద్దని యువకులకు సూచించారు. పార్టీ గొడవల్లో తలదూర్చి అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కౌంటింగ్ సందర్భంగా 144సెక్షను పకడ్బందీగా అమలు చేయాలని పోలీసులను ఆదే శించారు. విద్యార్థులు కుండా హింసాత్మక సంఘట నలకు కు పాల్పడ్డారని తెలిపారు. పోలీసు అంటే ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఎవ్వరినీ లెక్క చేయాల్సిన పనిలేదని, ఖాకీ సత్తా ఏమిటో చూపించాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సోమశేఖర సత్తెనపల్లి డిఎస్పీ గురునాధ బాబు పట్టణ సిఐ శ్రీనివాసరావు ఎస్ఐ లు సత్య నారాయణ సంధ్యారాణి పోలీసులు పాల్గొన్నారు.

భయం గుప్పిట్లో పల్నాడు నేతలు

(మొదటిపేజీ తరువాయి)

పని చేసే నాయకులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అగ్రనాయకులు చెప్పినా, క్రింది స్థాయి నాయకులు ప్రతికారం తీర్చుకోకుండా ఆగే పరిస్థితులు కనిపించటం లేదు. పాలకపక్షం తిరిగి అధికారంలోకి వస్తే మొన్న ఎన్నికలలో ఎదురు తిరిగిన నేతలు, తోంది. ఏ రాజకీయ నాయకులను కదిలించినా ఏదో తెలియని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ తమ పిల్లలు ఈ కేసులలో ఇరుక్కొని వారి జీవితాలను నాశనం చేసుకుంటారో అని పార్టీల నాయకుల వెంట తిరిగే పిల్లల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తమ పిల్లలను దూర ప్రదేశాలకు పంపించి ఈ గొడవలకు దూరంగా ఉంచే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా సంయమనం పాటించాలని పార్టీల నాయకులు క్రింది స్థాయి కేడర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఘర్షణలకు పాల్పడి నాయకులు, కార్యకర్తల జీవితాలను నాశనం చేసుకోకుండా పై స్థాయి నాయకులు ఆలోచించి తమ అనుచరులను సముదాయించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల హెచ్చరికలను, బెదిరింపులను రాజకీయ పార్టీల నాయకులు లెక్కచేస్తున్న దాఖలాలు కనిపించటం లేదు.

స్పార్క్ చెస్ అకాడమీ విద్యార్థి నిశ్చల్ ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఆలిండియా చిల్డ్రన్స్‌చెస్ టోర్నమెంట్‌లో నగరంలోని స్పార్క్ చెస్ అకాడమి విద్యార్థి తల్లా నిశ్చల్ అత్యంత ప్రతిభ కనపరచి విజేతగా నిలిచాడని స్పార్క్ చెస్ అకాడమి కోచ్ అండ్ సెక్రటరీ టి.నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గుజరాత్ అకాడమి నందు జరిగిన ఆలిండియా అండర్ -15 చెస్ టోర్నమెంట్ జరిగిందని ఇందులో 8 పాయింట్లకుగాను నిశ్చల్ 7.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానం సాధించాడని తెలిపారు. తల్లా నిశ్చల్ తమ అకాడమిలో శిక్షణ పొందుతున్నాడని తెలిపారు. గుణదలలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు తొమ్మిదవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. నిశ్చల్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలవడంతో పాటుగా రు. 5వేలు నగదు బహుమతి కూడా సాధించాడని తెలిపారు. ఈసందర్భంగా నిశ్చల్‌ను నగరంలోని పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

గ్రూప్-2 మెయిన్స్‌కు కెఎల్‌యులో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ వర్సిటీలో ఆన్‌లైన్ ద్వారా గ్రూప్-2 మెయిన్స్‌కు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ ఇస్తామని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ శనివారం తెలిపారు. గతంలో గ్రూప్-2 ప్రతిమినరీ పరీక్షలకు కూడా రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చామని తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణా తరగతుల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కెఎల్ యులో విద్యాభ్యాసం పూర్తి చేసిన వారితో పాటు ఆయా కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసి గ్రూప్-2కు సిద్ధపడుతున్న వారందరికీ తమ యూనివర్శిటీ లో ఆన్ లైన్ పద్ధతిలో ఉచితంగా శిక్షనా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎం.హెచ్.ఎస్. డీన్ డాక్టర్ ఎం. కిషోర్ బాబు మాట్లాడుతు ఈ శిక్షణ వలన లబ్ధి పొందిన విద్యార్థుల అభ్యర్థన మేరకు మళ్లీ గ్రూప్-2 మెయిన్సుకు కూడా ఉచితంగా ఆన్లైనులో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని కె.ఎల్. మేనేజిమెంటు నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 1 నుండి జులై 20 వరకు ఈ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రోజుకు రెండు గంటలు పాటు సోషల్ , ఆంధ్ర ప్రదేశ్ సంస్కృతి చరిత్ర, భారత రాజ్యాంగం, భారత, ఆంధ్ర ప్రదేశ్ గణంకాలు, సైన్సు మరియు టెక్నాలజి పాఠ్యాంశాలను క్షుణ్ణంగా బోధించబడతాయన్నారు. అనంతరం నమూనా పరీక్షలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. బి.ఎ. విభాగ అధిపతి డా.బి.శివనాగయ్య మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ మెయిన్సుకు అర్హత సాధించిన నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ సందేహాలను వివరంగా అడిగి నివృతి చేసుకునే వెసులుబాటు కల్పించబడిందన్నారు. కోచింగులో చేరాలనుకొనేవారు **https: //tinyurl. com/yurvf3k** అనే లింకులో తమ పేరు, వివరాలు నమోదు చేయాలన్నారు.

సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దాం : కేశన

ప్రజాశక్తి మంగళగిరి : అణగారిన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు, తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను కేటాయించి, ఉన్నత వర్గాలతో సమాన స్థాయిలో అభివద్ధి చెందేలా, అన్ని వర్గాల సాధికారతకు కృషి చేయడమే సామాజిక న్యాయమంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసన శంకరరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏవో కొన్ని పదవులు కొద్దిమంది అట్టడుగు వర్గ నాయకులకిచ్చి, కొద్దిపాటి లబ్ధిని చేకూర్చే సంక్షేమ పథకాలను అమలు జరిపినంత మాత్రానే అణగారిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించినట్లుగా భావించరాదన్నారు. అలాగే పలు ప్రాజెక్టులు, పరిశ్రమలు, పెద్ద పెద్ద భవంతులతో మహా నగరాలను నిర్మించినంత మాత్రాన పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరిగినట్లుగా భావించరాదన్నారు. దేశ జనాభాలో 85 శాతంగా ఉన్న బలహీనవర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లందరికీ విద్య- వైద్యం, వర్తక- వాణిజ్య, పారిశ్రామిక రంగాలు, వ్యవసాయం, ఇతర సామాజిక వనరుల న్నింటిలోనూ, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలన్నింట ిలోనూ, తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను కేటాయించి, సమగ్ర అభివృద్ధి జరిగినప్పుడే, సామాజిక న్యాయం అందించబడినట్లుగా, అదే నిజమైన మానవాభివద్ధి గా మనందరం భావించాలని కేసన తెలియజేశారు. కానీ ఈనాడు భారత్ లోని అణగారిన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయి తప్ప, సామాజిక న్యాయాన్ని మాత్రం అందించడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాటగా అధికార-ప్రతిపక్ష పార్టీలు, అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించే విషయంలో మాట మార్చుతున్నారే తప్ప ఆచరించడం లేదని విమర్శించారు. పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు అన్ని విధాన నిర్ణయక సంస్థలన్నింటిలోనూ అణగారిన వర్గాలకు తమ జనాభా దామాషా మేరకు స్థానాలు కల్పించబడ్డప్పుడే రాజకీయంగా సామాజిక న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు. అందుకే మహాత్మ జ్యోతిబా ఫూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల ఆలోచనల మేరకు" సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా " బీసీలు, మిగతా ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలందరినీ కలుపుకొని, ఐక్యంగా ఉద్యమిద్దామని శంకర రావు పిలుపునిచ్చారు.

ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ

ఓటర్ తీర్పు పై ప్రధాన పార్టీల ధీమా

ప్రజాశక్తి- పెదకూరపాడు

ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఇంకా రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులు, శ్రేణులతో పాటు ఆసక్తి కలిగిన వివిధ వర్గాల వారంతా పోలింగ్ పూర్తయిన రోజు నుంచి పోలింగ్ కేంద్రాల వారీగా లెక్క పెట్టుకుంటూ వస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ఇక గంటల వారీగా ఎదురు చూసే తరుణం వచ్చింది. పోలింగ్ పూర్తయ్యాక వారం రోజులు పాటు కూడికలు తీసివేతలతో సెగ్మెంట్లు, బూత్‌లు వారిగా లెక్క కట్టుకుంటూ గడిపిన ప్రధాన పార్టీల అభ్యర్థులు, నాయకులు సార్వత్రిక సమయంలో చివరి ఘట్టం ఆవశ్యకతం కానున్న తరుణంలో వారిలో టెన్షన్ పతాక స్థాయికి చేరుకుంది. మే 13న పోలింగ్ ముగియగా జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. కౌంటింగ్ సమయం సమీపిస్తుండడంతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఇటు ప్రజలు దృష్టి అంతా ఫలితాలపైనే ఉంది. ఓటర్ తీర్పు పై ఇరు పార్టీలు ధీమాగా ఉన్నారు. పెదకూర పాడు నియోజకవర్గంలో వైసిపి,టిడిపిలు ఇరువైపులా విజయంపై ధీమా వ్యక్తం చేయడానికి ప్రధాన కారణం క్షేత్రస్థాయిలో గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకుండా ఆయా పార్టీల క్యాడర్ పనిచేయడమే. నియోజకవర్గంలోని అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, పెదకూరపాడు మండలాల్లో సమానంగా తాయిలాలు పంపిణీ చేయడం. ఆయా పార్టీల క్యాడర్ పోటాపోటీగా ఓటర్లను భారీ స్థాయిలో పోలింగ్ కేంద్రాలకు తరలించటం జరిగింది. నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాకుండానే 89.18 శాతం పోలింగ్ నమోదు కావడం ఇరుపక్షాల లెక్కలు కొంచెం అటు ఇటుగా వచ్చి ఉండవచ్చునని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

వైసీపీ లేదా టిడిపి కూటమి గెలిచినా స్వల్ప ఆధిక్యతే రావచ్చని అంచనా. ప్రభుత్వంపై ఉద్యోగులు వ్యతిరేకత, నిరుద్యోగ యువత, ఇతర రాష్ట్రాలు ఉండే కాకుండా విదేశాల నుంచి వచ్చి అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారని అంచనా. మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు మహిళలను విపరీతంగా ఆకట్టుకోవడంతో మహిళలు రాత్రి 10 గంటల వరకు క్యూ లైన్ లో వేచి ఉండి ఓటు వేయడం టిడిపికి అనుకూల మనేందుకు సంకేతమని టిడిపి వాదన. జనసేన ఓట్ బ్యాంకు తమ పార్టీ విజయానికి సోపానమని టిడిపి ధీమా వ్యక్తం చేస్తోంది. 25 వేల కన్నా తక్కువ వేతనం కలిగిన ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడంతో ఆ వర్గాల నుంచి తమకు సానుకూలత వస్తుందని టిడిపి భావిస్తోంది. ఉద్యోగులు గంపగుత్తగా టిడిపికి ఓట్లు వేయలేదని వైసిపి నేతలు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి వచ్చిన యువత కేవలం టిడిపికి ఓటే లేదని తమ పార్టీకి అభిమానులు ఉన్నారనేది వైసీపీ వాదన. మహిళల పేరుతో అన్ని సంక్షేమ పథకాలు డిపిటి ద్వారా అందించడంతో సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం పట్ల వారు సానుకూలంగా ఉన్నారని మళ్ళీ వైసిపికే మళ్లీ పట్టం కట్టాలనే మహిళలు ఓట్లు వేశారని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ నియోజకవర్గానికి కొత్త కావడంతో అతనిపై ఎటువంటి అవినీతి ఆరోపణలు లేవు. క్లీన్ ఇమేజ్ పనిచేస్తుందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వైసిపి అభ్యరి నంబూరు శంకరరావు గత ఐదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయనతో పాటు పనిచేసిన క్యాడర్ పార్టీ మారి ఓడిస్తామని పంతం పట్టి మరీ పని చేశారు. ఇళ్ల స్థలాలు, డైరెక్ట్ గా నగదు పంపిణీ ఓట్లు రాలుస్తాయని వైసిపి వాదన. అయితే వయసు పెరిగే కొద్దీ ఓటర్లు వైసీపీకి ఓటు వేశారని, వయసు తగ్గే కొద్దీ కూటమికి ఓట్లు వేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఎన్నికల ప్రచారం చివరి అంకంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలను కూడా అంతంతమాత్రంగా ప్రచారం చేస్తూ ల్యాండ్ టైట్లింగ్‌పై ప్రధానంగా ప్రచార నిర్వహించారు. వైసిపి మాత్రం చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. రాజధానికి సమీపంగా ఉండటంతో ఆ ప్రభావం కూడా ఉండవచ్చు. పూర్తి ఫలితాలకు నాలుగవ తేదీ వరకు వేచి ఉండాల్సిందే.



ప్రజలు అనవసరంగా రోడ్లపైకి రావొద్దు

మైక్ ప్రచారం నిర్వహించిన పోలీసులు

ప్రజాశక్తి-క్రోసూరు

కౌంటింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు పలు సూచనలు చేస్తూ పోలీసులు శనివారం మైక్ ప్రచారం నిర్వహించారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. ఈ నెల5వ తేదీ ఉదయం వరకు దుకాణాలు స్వచ్ఛందంగా మూసేసి సహకరించాలని పోలీసులు కోరారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు రోజు ఎటు వంటి అల్లర్లు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అనవసరంగా రోడ్లపైకి రావొద్దని, బయట తిరుగుతూ ఇబ్బందుల్లో పడొద్దని పోలీసులు తెలిపారు.

కామాక్షి ట్రావెల్స్ బస్సు బోల్తా

- చిలకలూరిపేట మండల పరిధిలోని లింగంగుంట్ల వద్ద ఘటన
- 11 మందికి గాయాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట మండల పరిధిలోనిలింగంగుంట్ల గ్రామం వద్ద నెల్లూరుకు చెందిన కామాక్షి ట్రావెల్స్ బస్సు శనివారం ఉదయం బోల్తా కొట్టింది. ఘోర ప్రమాదం తప్పింది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం ఈ ట్రావెల్ బస్సు హైదరాబాదు నుంచి చిలకలూరిపేట మీదుగా కందుకూరుకు బస్సు వెళ్తోంది. డ్రైవర్ నిర్లక్ష్యం, మితిమీరిన వేగంతో వెళ్తున్న బస్సు లింగంగుంట్ల ప్రమాద స్థలము వద్దకు రాగానే అదుపు తప్పి, కరెంటు పోల్ స్తంభానికి ఢీ కొని పక్కకు బోల్తా పడింది.

ఈ బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో 11 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురికి ఎక్కువ గాయాలు కావడంతో చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా ఆసు పత్రిలో ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు పంపారు. అంబులెన్స్ లో కొంత మందిని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపామని, మిగిలిన వారిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ రవికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.87/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.K.SUBBA REDDY AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4: Mr. Malapati Venkata Reddy, S/o. M.Peddi reddy, A/a. 43 Years, Occ: Bussiness, Prop: M/s. M.V.R Polymers, Near Saibaba Temple, By-Pass Road, Phase-III, Indira Auto Nagar, Guntur. R/o. D.No.13-4-29, Gunturivari Thota, 3rd Lane, Guntur.
OPPONENT NO.6: Mrs. Kolli Sujatha, W/o.K.Subba Reddy, A/a.38 Years, Occ: Property Holder, D.No.16-6-261, Back Side R.T.C. Bus Stand Road, Thammareddy Nagar, 2nd Line, Old Guntur, Guntur.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 and 6 of you and 5 others for recovery of Rs.19,08,820/- (Rupees NINETEEN LAKHS EIGHT THOUSAND EIGHT HUNDRED AND TWENTY ONLY) and the same is posted to 22-06-2024 for the appearance of you i.e., Opponent Nos.4 and 6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.26/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.K.RAMA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1: MR.KADIYALA RAMA RAO, S/O.VENKATESWARLU, A/A.40 YEARS, OCC:PROP.M/S.RAJANI SPINTEX, D.NO.1-1290, KONDRUPADU, NARASARAOPET ROAD, CHILAKALURI PET. R/O.D.NO.2-97, YALLAMANDA (P), NARASARAOPET (M), PALNADU DIST.
OPPONENT NO.4: MR.MARRI VENKATESWARLU, S/O.YELLAMANDA, A/A.51 YEARS, OCC:PROP.M/S.SRI VENKATA DURGA COTTON TRADERS, ETUKURU ROAD, BYPASS, TSR COMPLEX, OPP:TMC, GUNTUR. R/O. D.NO.25-27-40, LAKSHMI NAGAR, 2ND LINE, NALLAPADU ROAD, ANKIREDDY PALEM, GUNTUR RURAL MANDAL, GUNTUR DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 4 of you and 6 others for recovery of Rs.23,02,317/- (Rupees TWENTY THREE LAKHS TWO THOUSAND THREE HUNDRED AND SEVENTEEN ONLY) and the same is posted to 22-06-2024 for the appearance of you i.e., Opponent Nos.1 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.1/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.VANKAYALA JAYANTHIDEVI AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1: Mrs.Vankayala Jayanthi Devi, W/o. V. Murali Gopala Krishna, Prop:M/s.Tharkins Weigh Bridge, D.No.11-276/1, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist. R/o. D.No.11-34,35, Old S.B.I. Road, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist.
OPPONENT NO.2: Mr. Vankayala Murali Gopala Krishna, S/o.V.Pitchaiah, Prop: M/s. Steel City Securities & Tarkins Securities Ltd., Near Tarkin Weigh Bridge, Janpadu Road, Piduguralla Post & Mandal, Palnadu Dist. R/o. D.No.11-34,35, Old S.B.I. Road, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 2 of you and 5 others for recovery of Rs.13,99,791/- (Rupees THIRTEEN LAKHS NINETY NINE THOUSAND SEVEN HUNDRED AND NINETY ONE ONLY) and the same is posted to 22-06-2024 for the appearance of you i.e., Opponent Nos.1 and 2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.2/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.VANKAYALA MURALI GOPALA KRISHNA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1: Mr. Vankayala Murali Gopala Krishna, S/o.V.Pitchaiah, Prop: M/s. Steel City Securities & Tarkins Securities Ltd., Near Tarkin Weigh Bridge, Janpadu Road, Piduguralla Post & Mandal, Palnadu Dist. R/o. D.No.11-34,35, Old S.B.I. Road, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist.
OPPONENT NO.5: Mrs.Vankayala Jayanthi Devi, W/o. V. Murali Gopala Krishna, Prop:M/s.Tharkins Weigh Bridge, D.No.11-276/1, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist. R/o. D.No.11-34,35, Old S.B.I. Road, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 5 of you and 3 others for recovery of Rs.13,96,876/- (Rupees THIRTEEN LAKHS NINETY SIX THOUSAND EIGHT HUNDRED AND SEVENTY SIX ONLY) and the same is posted to 22-06-2024 for the appearance of you i.e.,Opponent Nos.1 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.3/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.VANKAYALA MURALI GOPALA KRISHNA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1: Mr. Vankayala Murali Gopala Krishna, S/o.V.Pitchaiah, Prop: M/s. Steel City Securities & Tarkins Securities Ltd., Near Tarkin Weigh Bridge, Janpadu Road, Piduguralla Post & Mandal, Palnadu Dist. R/o. D.No.11-34,35, Old S.B.I. Road, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist.
OPPONENT NO.2: Mrs.Vankayala Jayanthi Devi, W/o. V. Murali Gopala Krishna, Prop:M/s.Tharkins Weigh Bridge, D.No.11-276/1, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist. R/o. D.No.11-34,35, Old S.B.I. Road, Janpadu Road, Piduguralla Post and Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 2 of you and 4 others for recovery of Rs.12,60,178/- (Rupees TWELVE LAKHS SIXTY THOUSAND ONE HUNDRED AND SEVENTY EIGHT ONLY) and the same is posted to 22-06-2024 for the appearance of you i.e., Opponent Nos.1 and 2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT



పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతున్న జి.రవిబాబు

'ఉపాధి హామీ' పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ ఉపాధి హామీ చట్టం కింద పని చేసే ప్రదేశంలో కూలీలకు ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, ప్రథమ చికిత్స అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రవిబాబు అన్నారు. అమ రావతి మండలం మునుగోడులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ పని ప్రదేశాలలో అనుకోని ప్రమాదం జరిగితే తక్షణ ప్రథమ చికిత్స కోసం ప్రథమ చికిత్స కిట్లు ఉంచాల్సి ఉన్నప్పటికీ అందుబాటులో ఉంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల మునుగోడు గ్రామ పరి ధిలో ఉపాధి హామీ పని చేస్తున్న మద్దిగుంట్ల సాంబశివరావు, కంపను తగలబెడుతుండగా పట్టుకున్న కర్ర విరిగిపోయి నిప్పుల్లో పడి చేతులు ఆయన కాళ్లు కాలిపోయాయని, వారం రోజులు పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారని, నెల రోజుల క్రితం రొంపిచర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన మహిళా కూలీ పాము కాటుకు గురై ప్రాణాపాయ స్థితి నుండి బయట పడిన ఘటనలను ప్రస్తావించారు. ఆయా ఘటనల్లో గాయపడిన కూలీలను సంబంధిత అధికారులు పరామర్శించ లేదని ఎటువంటి ఆర్థిక సాయం ఇవ్వలేదని విమర్శించారు. కూలీలకు 5 వారాల వేతనం పెండింగ్‌లో ఉందని నిబంధనల ప్రకారం ఒక వారం వేతనం మాత్రమే పెండింగ్ ఉండాలని అన్నారు. పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించ డంతో పాటు పని దినాలను 200 రోజులకు పెంచి రోజుకు రూ.500, సమ్మర్ అలవెన్స్, తాగునీరు, మజ్జిగ అలవెన్స్ కోసం ఐక్యమత్యంతో సంఘాన్ని బలపరుచు కోవాలని కోరారు.100 రోజులు పూర్తి చేసిన ప్రతి ఉపాధి హామీ కూలీకి గడ్డపార,చెలగపార సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ మొహిద్దీన్, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతి

'ప్రత్తి విత్తనాలు.. బ్లాక్ మార్కెట్‌లో' ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఎమ్మార్పీని దాటి ప్రత్తి విత్తనాలు అమ్మితే విత్తన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతి తెలిపారు. శనివారం జిల్లా ఎడిషన్ లో 'ప్రత్తి విత్తనాలు.. బ్లాక్ మార్కెట్‌లో' అనే శీర్షికతో వెలువడిన కథనంపై మండల వ్యవసాయ శాఖ అధికారి స్పం దించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మం డలంలో 6212 హెక్టార్లలో ప్రత్తి వేస్తారని అంచనా. అందుకు అనుగుణంగా 38 825 ప్యాకెట్లు అవసరమని పై అధి కారు లకు తెలిపామన్నారు. అందుకు అనుగుణంగా షాపుల్లోనికి విత్తనాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. విత్తనాల షాపు లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామన్నారు. డీలర్ వద్ద తప్పనిసరిగా విత్తన బిల్లు తీసుకోవాలని ఆమె కోరారు. ఎమ్మార్పీకి మించి అమ్మితే పెదకూరపాడు వ్యవసాయ శాఖ అధికారి 8331056932 కానీ, సత్తెనపల్లి ఏడిఏ 833105 6930 నంబర్‌కు గాని ఫోన్ చేయాలని కోరారు. అధిక ధర లకు అమ్ముతున్నట్లుగా ఎంతవరకు ఫిర్యాదు రాలేదన్నారు. రైతు భరోసా కేంద్రాలలో ప్రస్తుతం పచ్చి రొట్ట విత్తనాలు 50 శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు. ప్రత్తి, మిరప విత్తనాలు కూడా ఆర్‌బికెలో అందించాలని ఏపీ సీడ్స్ గుంటూరు వారికి తెలియజేశామని ఏవో వివరించారు.

భానుడు భగభగ .. ప్రజలు విలవిల

ప్రజాశక్తి -పెదకూరపాడు

అధిక ఉష్ణోగ్రతలకు తోడు వేడి గాలులు వీస్తున్నాయి. ఉక్కపోతతో జనం ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావడం లేదు. ఉదయం 8 గం టల దాటితే బయటికి వెళ్లాలంటే పెదకూర పాడు ప్రజలు బెంబే లెత్తిపోతున్న పరిస్థితి.



రోహిణి కార్తెలో రోళ్ళు పగులు తాయని సామెత. అందుకు అనుగుణం గానే ఎండలు మండుతున్నాయి. 43 డిగ్రీల వరకు నమోదవుతున్న ఎండ తీవ్రత అధికంగా ఉంది. అధిక ఉష్ణోగ్రతలకు తోడు వేడి గాలులు వీస్తున్నాయి. ఉక్క పోతతో జనం ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావడం లేదు. ఉదయం 8 గంటల దాటితే బయటికి వెళ్లాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం నాలుగు ఐదు గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగుతుంది. దీంతో పగటిపూటంతా రోడ్లు, వీధులన్నీ నిర్మానుషంగా దర్శన మిస్తున్నాయి. వర్షాలు వల్ల మే నెలలో వాతావరణం చల్లబడింది. మే నెల 28 నుంచి మళ్లీ వేడెక్కింది. పెదకూరపాడులో రద్దీగా ఉండే కచేరీ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్ జనాల్లేక వెలవెల బోతు న్నాయి. కిరాణా షాపులు,హోటల్ వ్యాపా రాలు కూడా గణనీయంగా తగ్గాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న వృద్ధులు ఎండ దెబ్బకు మరణిస్తున్న ఘటనలు పెద కూరపాడు లో చోటు చేసుకున్నాయి.

కుంటుపడుతున్న వ్యవసాయ పనులు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యే ముందు రైతులందరూ ట్రాక్టర్ల ద్వారా పొలాలు దుక్కి దున్నుతారు. ఎండ తీవ్రత, ఉక్కపోతతో వ్యవసాయం కూడా సాగిన పరిస్థితి ఉంది. వ్యవసాయ కార్మికులు పొలాల్లో పుల్లలు ఏరివేత, నలిచెత్త కార్య క్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఎండకు ఆ పనులు కూడా నిలిచిపోయాయి. ఎండలు అధికంగా ఉండ టంతో ఉపాధి కోల్పోయామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణ పనులు కూడా కుంటుపడుతున్నాయి. భవనం లోపల ఉండే పనులు మాత్రమే చేస్తున్నారు. బయట చేసే పనులు నిలిపివేస్తున్నారు. పశువులు, గొర్రెలు, మేకలకు కూడా ఎండలలో మేత దొరకని పరిస్థితి ఉంది. మేతకు వెళ్లిన పశువులు ఎనిమిది గంటలకే చెట్ల కింద చేరు తున్నాయి. దీంతో పశువుల కాపర్లు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విద్యుత్ కోత

సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్న పదో తరగతి ఇంటర్ విద్యార్థులు వేడి సెగలతో అల్లాడుతున్నారు. విద్యుత్ వాడకం పెరిగింది. దీంతో అప్రకటిత విద్యుత్ కోతలు పెరిగాయి. విద్యుత్తు కోత విధిం చడం వల్ల మరింతగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్ధరాత్రి వేళ విద్యు త్తును నిలిపివేస్తున్నారు. దీంతో గాలి లేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది.

శీతల పానీయాలకు రెక్కలు

శీతల పానీయాల ధరలకు రెక్కలు వచ్చాయి. ఒకపక్క విద్యుత్ కోతలతో అల్లా డుతూ ఉంటే మరొకపక్క కూల్ డ్రింక్స్ ధరలు పెంచి అమ్ముతున్నారు. కొబ్బరి బొండాల ధరలు సైతం పెంచి అమ్ము తున్నారు. గతంలో లీటరు 80 రూపా యలు ఉండేది. ప్రస్తుతం ఎనిమిది వందల ఎం ఎల్ బాటిల్ రూ.100 కు అమ్ముతున్నారు. ఈ ధరలను నియం త్రించే పరిస్థితి లేదు.

ఎండలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ వెలుకొండారెడ్డి



అవసరమైతే తప్ప ఎండలో ఎవరు బయ టకు రావద్దని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం డాక్టర్ వెలుకొండారెడ్డి తెలిపారు. చల్లని నీరు, కొబ్బరి నీళ్ల పలు మార్లు తాగాలని సూచించారు. తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటే గొడుగు విని యోగించా లన్నారు. ముఖమంతా కవర్ అయ్యేలా చూసుకోవాలన్నారు. అధిక ఎం డల వల్ల నీరసం వస్తుందన్నారు. అవసం ˊమైతే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలని కోరారు.

పశువులకు వడదెబ్బ ముప్పు

- రోజురోజుకు పెరుగుతున్న ఎండలు
- పాల దిగుబడిపై తీవ్ర ప్రభావం



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోహిణి కార్తె నేపథ్యంలో భానుడు నిప్పులు కురిపిస్తుండడంతో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పెరిగిన ఎండలతో గ్రాసం కోసం బయట తిరిగే పశువులకు ఇబ్బందికరంగా మారింది. నోరులేని పశువులు అనారోగ్యానికి గురైతే పశు పోషకులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. వేసవిలో ఎండ తీవ్రతకు పశువులు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుంది.వడ దెబ్బకు గురైన పశువులను పశు పోషకులు గుర్తించి ప్రథమ చికిత్స అందించే చర్యలు చేపట్టాలి. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బకు గురి కాకుండా పశువులను కాపాడుకోవచ్చని పశు వైద్యాధికారులు సూచిస్తున్నారు. వేసవిలో వడదెబ్బ తగిలితే పాల దిగుబడి తగ్గడమే గాక పశువులు ఎదకు రావని చూడు కట్టే అవకాశం ఉండదని పశు వైద్యులు చెబుతున్నారు. 2019 పశు గణన లెక్కల ప్రకారం పల్నాడు జిల్లాలో 4,67,046 గేదెలు, 66072 ఆవులు ఉన్నాయి. పశు పోషణతో ఉపాధి పొందు తున్న రైతులు వాటిని ఎండల బారి నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

వడదెబ్బకు గురైన పశువు లక్షణాలు....

వడదెబ్బకు గురైన పశువుల లక్షణాలను పరిశీలిస్తే శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల నుంచి 108 డిగ్రీల వరకు పెరుగుతుంది. వేసవిలో పశువుల శరీర ఉష్ణోగ్రత కంటే బయటి ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో చెమట ద్వారా శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ కోల్పోయి శరీర ప్రక్రియ మందగిస్తుంది. దీంతో శరీర ఉష్ణోగ్రత పెరగడంతో పాటు శ్వాస, గుండె, నాడి వేగం పెరుగుతాయి. మూత్ర విసర్జన కూడా కుంటు పడుతుంది. శ్వాస క్రియ ఎక్కువగా ఉండి పశువు నీరసంగా కనబడుతుంది. ఒక్కోసారి కిందపడి కొట్టుకొని స్పృహ కోల్పోతాయి. పశు చర్మం సున్నితత్వం కోల్పోయి గట్టిపడడంతో పాటు నోటి వెంట చొంగ కారుస్తూ క్రమంగా అపస్మారక స్థితిలోకి వెళ్లి కొన్ని సందర్భాలలో మరణిస్తాయి.

వడదెబ్బ ప్రభావంతో చూడు పశు వులు ఈసుక పోవడం పాడి పశువులలో పాల దిగుబడి తగ్గిపోయి పశు పోషకులు నష్టపోతున్నారు. దూడల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి దూడలకు అతిసార వ్యాధి వ్యాపిస్తుంది.

నివారణ చర్యలు

వేసవిలో పశు వులను ఎక్కువగా ఎండ సమయంలో బయటకు వదల కూడదు. ఉదయం, సాయంత్రం చల్లగా ఉన్న సమయాల్లో మాత్రమే పశు వులను మేత కోసం బయటకు వదల డంతో పాటు పచ్చి మేతను మాత్రమే పెట్టాలి. పశువులను చల్లని నీటితో పలుమార్లు కడ గాలి. గేదెలకు 60-70లీటర్లు, ఎద్దులకు 90 నుంచి 100లీటర్ల వరకు మంచినీళ్లు తాపాలి. సూడి పశువులకు చివరి త్రైమాసికంలో మేత కోసం బయటకు వదలకుండా ఇంటి దగ్గరే మేత ఏర్పాటు చేయాలి. సేద్యపు ఎద్దుల చేత వీలైనంత తక్కువ పని చేయించు కోవాలి. ఎండ అధి కంగా ఉన్న సమయంలో వాటిని నీడలో సేద తీరేలా చూసుకోవాలి. నీరు, విశ్రాంతి ఎక్కువగా ఇవ్వాలి. నాటు జాతి పశువుల కంటే సంకర జాతి ఆవులు, గేదెలు త్వరగా వడదెబ్బకు గురవుతాయి. గాలి బాగా వచ్చేలా ఎత్తైన పశువుల కొట్టాలను గడ్డితో నిర్మించాలి. రేకులు, కప్పులు ఉన్న పశు వుల షెడ్లపై గడ్డిని కప్పి మధ్యాహ్న సమ యంలో నీటిని చల్లాలి. కలుషితమైన నీటిని తాగితే వ్యాధి కారక క్రిములు శరీ రంలోకి చేరి పారుడు వ్యాధులు కలిగే అవ కాశం ఉండటంతో శుభ్రంగా ఉండే నీటిని ఎల్లప్పుడు అందుబాటులో ఉంచాలి.

వడ దెబ్బ సోకిన పశువుకు చికిత్స అవసరం

డాక్టర్ ఆవుల సాయి మహేష్ రెడ్డి, పశు వైద్యులు, కర్లకుంట , రొంపిచర్ల మండలం



వడదెబ్బకు గురైన పశువులను చల్లని గాలి వీచే ప్రదేశంలో ఉంచాలి. పశువు శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరుకోవ డానికి పలుమార్లు చల్లని నీటితో కడగాలి.చల్లని నీటిని అందు బాటులో ఉంచాలి. పశు వైద్యులను సంప్రదించి చికిత్స చేయిం చాలి. వేడిని తగ్గించే ఇంజెక్షన్లతో పాటు సెలైన్లను ఎక్కించడం వలన శరీరానికి సరిపడా గ్లూకోజ్, ఎలక్ట్రోలైట్స్ అంది పశువు నిరసం నుంచి బయట పడతాయి. ఒక్కసారి వడదెబ్బ తగిన పశువుకు గతంలో మాదిరిగా పాల దిగుబడి ఉండే అవకాశం ఉండదు. సరైన జాగ్ర త్తలతో ప్రయోజనం చేకూరుతుంది.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి-ఈపూరు

ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలో రైతులకు అవ సరమైన పచ్చి రొట్ట విత్తనాలు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు ఏవో ఆర్ రామారావు శనివారం తెలిపారు.మండలానికి 77 క్వింటాళ్ల జీలుగా, 87 క్వింటాళ్ల జనుము విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒక కేజీ 88 రూపాయలు కాగా 50 శాతం రాయితి పోను మిగిలింది రైతులు చెల్లించాలన్నారు. అవసరమైన వారు పట్టా దారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలన్నారు.



విత్తనాల బ్యాగులను పరిశీలిస్తున్న ఏవో రామారావు

ప్రజాశక్తి
గుంటూరు
5
ఆదివారం 2 జూన్ 2024

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుపై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పార్లమెంట్, శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా లెక్కింపు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో గుంటూరు పార్లమెంట్, శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విధులు కేటాయించిన సిబ్బందికి నిర్వహించిన హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వ్యాలిడేషన్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ తాజాగా జారీ చేసిన మార్గదర్శకాలపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే లెక్కింపు కోసం సహాయక సిబ్బందిని కూడా నియమించడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఈవియం ఓట్లను లెక్కింపు చేసినంత సులభతరం కాదన్నారు. పోస్టల్ బ్యాలెట్ వ్యాలిడేషన్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ క్షుణ్ణంగా ప్రతి అంశంపై వివరంగా నిబంధనలు వివరించడం జరిగిందన్నారు.



మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే అయ్యేటట్లు నిర్వహించాల్సి వుంటుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ పెద్ది రోజా, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఐటి నోడల్ అధికారి రఘు, రిటర్నింగ్ అధికారులు, సహాయక విధులు కేటాయించిన ఉద్యోగులు , అధికారులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుపాను బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి, పెదనందిపాడు

మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరికీ పరిహారం పూర్తిస్థాయిలో అందలేదని నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం పెదనందిపాడు మండల రైతు సంఘం విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో పచ్చి రొట్ట విత్తనాలు జనుము, జీలగ, పిల్లి పెసర విత్తనాలను వెంటనే అందుబాటులో ఉంచి 90 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్ సాగు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆర్బికేలలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని, భూసార పరీక్షలు నిర్వహించి అవసరమైన సూక్ష్మ పోషకాలు జింకు, జిప్సం, బోరాన్ వంటివి ఉచితంగా రైతులకు పంపిణీ చేయాలని కోరారు. పత్తి తదితర విత్తనాలు బ్లాక్ మార్కెట్ ఏర్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టంలో లోపాలు ఉన్నాయని, రైతులలో తీవ్ర గందరగోళం నెలకొని ఉందని, కార్పొరేట్లకు, పెట్టుబడిదారీ కంపెనీలకు సులభంగా భూమిని బదిలీ చేసేందుకు ఈ చట్టాన్ని తెచ్చారని, వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు జరగకబోవటం సమంజసం కాదన్నారు. కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. సమా వేశాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వెంటనే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులను చేపట్టి సాగు, తాగునీటి ఇబ్బందులను తొలగించాలని కోరారు. కొండపాటూరు మైనర్, అప్పాపురం ఛానల్ ఇతర పంట కాలువల పూడికతీత పనులను వెంటనే చేపట్టాలన్నారు. సమావేశంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు పోపూరి సుధీర్, కాపు వెంకట సుబ్బారావు, నాయకులు జంపని రామారావు, దొప్పలపూడి రమేష్ బాబు, చుక్క యానాదులు, కన్నెగంటి చంద్రరావు, నల్లమోతు రాజేంద్ర, పి భువనేశ్వరి, బండి భోగేశ్వరరావు, గద్దె నాగమల్లేశ్వరరావు, షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



పెదనందిపాడు లో రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్

కాలువల్లో పనిచేసేప్పుడు విషపురుగులు కుడుతున్నాయి

కనీసం మెడికల్‌కిట్లు కూడా లేవు - నాయకులకు ఆవేదన తెలిపిన ఉపాధికూలీలు

ప్రజాశక్తి -పెదకాకాని

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మెడికల్ కిట్లు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈ మని అప్పారావు సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు . శనివారం పెదకాకాని మండలం వెంకటకృష్ణాపురం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకుల దృష్టికి అనేక సమస్యలను ఉపాధి కూలీలు తీసుకువచ్చారు. కాలువల్లో పనిచేస్తున్నప్పుడు పాములు, విషపురుగులు కుడుతున్నాయని కనీసం మెడికల్ తిట్లు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మేట్లకు గతంలో ఐదు రూపాయలు చెల్లించే వారిని ఈ సంవత్సరం నుండి దానిని తీసివేశారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో 30 వేల కోట్ల రూపాయలు తగ్గించిందని ,నిధులను పెంచాల్సింది పోయి రోజురోజుకు ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తుంటే మరి ఉపాధి హామీ పనిని ఎలా సమర్ధవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనుల్లో 60 శాతం నిధులను మెటీరియల్ కాంపోనెంటుకు ఖర్చు పెట్టుకోవచ్చు అని నిర్ణయం చేశారని ఇది సరైనది కాదని అన్నారు. వడదెబ్బ తగిలిన తగిలిన కూలీలకు, అలాగే పని చేస్తున్న సందర్భంలో పాములు, ఇతర విషపురుగులు కాటు వేసిన వారికి, గాయాలైన వారికి నష్టపరిహారం చెల్లించాలని, వారికి తగ్గేవరకు వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నీరుగారుస్తూ ఉపాధి కూలీలను మోసం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ కూలీలు పని కోసం వలసలు పోకుండా గ్రామంలోనే పనిచేసుకునేటట్లుగా వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితంగా 2005వ సంవత్సరంలో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కూలీలకు కుటుంబానికి వంద రోజులు పని కల్పించే విధంగా ఎంతో ఉపయోగకరంగా ఈ చట్టం తీసుకొచ్చారని దీనిని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసే దానికోసం కుట్రలు చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. దానిలో భాగమే రెండు పూటలా పని పద్ధతిని తీసుకురావడం గతంలో ఇచ్చినటువంటి సదుపాయాలని ఎత్తివేయడం చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునే దానికోసం ఉపాధి కూలీలంతా ఐక్యంగా పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీలకు ఇచ్చేటటువంటి సమ్మర్ అలవెన్స్ ,పలువు, పారకు డబ్బులు, మంచినీటికి డబ్బులు ,మేట్లకి ఏడు రూపాయలు వెంటనే చెల్లించాలని లేనిచో ఉపాధి కూలీలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు.



వెంకటకృష్ణాపురంలో ఉపాధికూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు



సాగునీరు కాలువలను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు

కాలువలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

ప్రజాశక్తి దుగ్గిరాల

గుంటూరు అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ శనివారం జలవనరుల శాఖ అధికారులతో కలిసి డెల్టా ప్రాంతంలోని కాలువలను పరిశీలనకు వచ్చారు. జలవనరల శాఖ డి ఈ ఎన్ కెవి ప్రసాద్ డ్రైనేజ్ కాలువల డి ఈ ఎం అనిల్ కుమార్ ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులను అడిగి ఆయన అనేక విషయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా సాగు నీరు అందించే క్రమంలో ఉత్పన్న మౌతున్న సమస్యలు, వర్షాలు అధికంగా కురిసినప్పుడు చెలలో నీరు బయటకు పంపించే విధానం తదితర అంశాలను అధికారులు ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డీ సి కే ఎస్ స్వాతి జల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లైబ్రరీలో కొనసాగుతున్న వేసవి శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథా లయంలో నిర్వ హిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం పిల్లలకు ఉత్సాహం కలిగించే కథలు చెప్పించారు. తర్వాత పిల్లలతో ఖోఖో ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలీసెట్ కౌన్సెలింగ్‌కు 300 మంది హాజరు

ప్రజాశక్తి-గుంటూరు

పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న పాలీసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా శనివారం 75001 నుండి 92000 ర్యాంకుల వరకూ ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించగా నల్లపాడులోని ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాఏలజి 300 మంది విద్యార్థులు హాజరయ్యారు.నేడు 92001 నుండి 108000 ర్యాంకుల వరకూ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

సిపిఎం నేత పుతుంబాకకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, సత్తెనపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుతుంబాక వెంకటపతి 31వ వర్ధంతి సభ కామ్రేడ్ జి.వి. రావు అధ్యక్షతన పొనుగుపాడులో నిర్వహించారు. సభకు ముందుగా వెంకటపతి చిత్రపటానికి ఫిరంగిపురం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటపతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఉద్యమాల బాటలో పయనించారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారని తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మించాల్సిందేనని 1954లో సత్తెనపల్లిలో 50 వేల మంది రైతులతో నిర్వహించిన పెద్ద బహిరంగ సభ జయప్రదం అవడంతో వెంకటపతి కీలక పాత్ర పోషించారన్నారు. ఫిరంగిపురం సమితి ప్రెసిడెంట్ గా శాసనసభ్యులుగాను పదవి పదవి బాధ్య తలు నిర్వహించి కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు ఎలా పని చేస్తారు నిరూపించిన మహా వ్యక్తిని ఆయన అన్నారు. ఆయన ఆశయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వెంకటపతి చిత్రపటానికి రైతు సంఘ నాయకులు,కె. కోటేశ్వరరావు, జి.వి.రావు, కార్మిక నాయకులు షేక్ ఖాజా మస్తాన్వలి, సిహెచ్ శ్రీనివాసరావు తెలగ తోటి తదితరులు నివాళులర్పించారు.

కూరగాయల ధరలకు రెక్కలు

- జిల్లా వ్యాప్తంగా 5 వరకు కొనసాగనున్న 144 సెక్షన్
- చిలకలూరిపేటలో ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు
- రైతు బజార్లలో ఉదయం పూట కూరగాయలు విక్రయించండి: ప్రజల విజ్ఞప్తి



చిలకలూరిపేటలోని రైతుబజార్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు



ప్రజాశక్తి-చిలకలూరిపేట

సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు ఈ నెల 4వ తేదీన వెలువడనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో 5వ తేదీ వరకు 144 సెక్షన్ కొనసాగనుంది. దీంతో, పట్టణంలో కూరగాయల ధరలు విప రీతంగా పెరిగిపోయాయి. వ్యాపారులు వారి ఇష్టాను సారం అమ్ముతున్నారు. టమోటా కిలో ధర రూ.40 ఉండగా, ప్రస్తుతం దాని ధర రూ. 100 నుంచి రూ.130, వంకాయలు రూ. 40 నుంచి రూ.100, కాకర రూ.60 నుంచి రూ.100, బెండ కాయలు రూ.60 నుంచి రూ.120, దొండకాయలు రూ. 60 నుంచి రూ.100కు అమ్ముతున్నారు. పచ్చి మిర్చి కిలో రూ.60/70 విక్ర యించగా ప్రస్తుతం రూ. 200 ఉంది. క్యారెట్ రూ.60 నుంచి రూ.100, బీట్రూట్ రూ.50 నుంచి రూ.100 ఉంద. ఈవిధంగా వ్యాపారులు విక్రయి స్తుండటంతో వినియోగదారులకు ఏం అర్థం కాని పరిస్థితి నెలకొంది. నిరుపేద ప్రజలు ఏమి కొనాలో ఈ నాలుగు రోజులు ఏమి తినాలో అర్థంకాక సతమత మవుతున్నారు. ఇంత ధరలు చెల్లించి కొనాలంటే కష్టంగా ఉందని, రైతు బజా ర్లలో ఉదయం 9 గంటల లోపు అమ్మకాలు కొనసాగించేలా అధి కారులు అనుమతివ్వాలని ప్రజలు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డి

జీవితాలను జైలుపాలు చేసుకోవద్దు

ప్రజాశక్తి-మాచర్ల

గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడేందుకు నాయకులు సహకరించాలని తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డి కోరారు. స్దానిక తహశీల్ధార్ కార్యాలయంలో శనివారం మండల, పట్టణ పరిధిలో అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో శాంతి భద్రతల అంశంపై కమీషనర్ దేవళ్ళ వెంకట దాసు, ఎంపిడిఓ సరోజినిదేవి, రూరల్ ఎస్.ఐ రాజశేఖర్‌లతో కలిసి సమావేశాన్ని తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల అంశంపై అధికారులు చాలా కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. అనవసరంగా కేసులలో ఇరుక్కోని జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని వివరించారు. శాంతి భద్రతలను కాపాడేందుకు రాజకీయ నాయకులు తమ వంతు సహకరించాలని కోరారు.

న్యాయవాదిని హత్య చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-క్రోసూరు

యువ న్యాయవాది సంపత్ కుమార్ ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి దాసు డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూపురానికి చెందిన సంపత్ కుమార్ మరో న్యాయవాది కృష్ణారెడ్డితో స్థల వివాదం ఉందని, కృష్ణారెడ్డి తో తనకు ప్రాణహాని ఉందని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయనకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు.కృష్ణారెడ్డి, అతని కుమారుడు నాగార్జున, అనుచరులపై పలు సెక్షన్ల కింద,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను వీలైనంత త్వరగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న 144 సెక్షన్ ఎత్తివేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు ,డివిజనల్ కమిటీల సభ్యులతో ధర్నాలు చేస్తామని దాసు, పల్నాడు డివిఎంసి అధ్యక్షులు వట్టెకు మరియదాసు, డివిఎంసి సభ్యులు బంక శ్రీనివాసరావు అన్నారు.



ఘనంగా హనుమత్ జయంతి

ప్రజాశక్తి -క్రోసూరు

హనుమత్ జయంతి సందర్భంగా క్రోసూరు మండలంలోని పలు ఆంజనేయ స్వామి దేవాలయాల్లో పలు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్శకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. క్రోసూరులో ని సిద్దిపాలెంలో వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సందర్శకులు ప్రసాదాలు పంపిణి చేశారు. అదేవిధంగా స్థానిక షిర్డీ సాయిబాబా దేవస్థానం లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రముఖ వ్యాపారవేత్త తొమ్మండ్రు సాంబశివరావు దంపతులు స్వామి వారికీ గారెలు, పూర్ణాలు, తమలపాకులు, నిమ్మకాయలు, మామిడి పండ్లతో కార్యక్రమాలు నిర్వ హించారు.

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది శనివారం మలేరియా నివారణ అవగాహన ర్యాలీలు, శిబిరాలను నిర్వహించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద సిబ్బంది చేపట్టిన ర్యాలీని జెండా ఊపి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని, దోమల నివారణకు ముందుగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని, చెత్తా చెదారం లేకుండా ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ములు,ఖాళీ కొబ్బరి బొండాలలో నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె.రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు జ్వరాలు తదితర జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా ప్రధానంగా దోమల వృద్ధి రేటును అరికట్టాలని సూచించారు. మలేరియా, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక అంశాలపై అవగాహన కల్పిస్తా మన్నారు. మలేరియా మాసోత్సవాలు ఈ నెల 30 వరకు నిర్వహిస్తామన్నారు. కీటక జనిత వ్యాధుల వలన శరీరానికి కలిగే ప్రాణాపాయం గురించి అవగాహన శిబిరాలు, ర్యాలీల ద్వారా ప్రజలను చైతన్య పరచనున్నట్లు తెలిపారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ద్వారా పరిసరాల శుభ్రతపై ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ప్రజల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ బి గీతాంజలి, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ కొల్లిపర శ్రీనివాస్, డాక్టర్ కుంచాల శ్రీనివాసరావు, డాక్టర్ చుక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ బి.రవి



పొత్తూరి నాగేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న చిత్రం

పులిచింతల డిప్యూటీ తహశీల్దార్ పదవీ విరమణ

ప్రజాశక్తి-క్రోసూరు

పులిచింతల డిప్యూటీ తహశీల్దర్‌గా విధులు నిర్వహిస్తున్న పొత్తూరి నాగేశ్వరరావు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మండల కేంద్ర మైన క్రోసూరులోని షాదీఖానాలో నిర్వహించన కార్యక్రమంలో క్రోసూరు రెవెన్యూ శాఖ, మండల పరిషత్ అధికారులు నాగేశ్వరరావు దంపతులను సత్కరించారు. ఈ సంద ర్భంగా తహశీల్దార్ సువర్ణ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ముప్పై ఏళ్లు పలు హోదాల్లో పని చేసిన నాగేశ్వరరావు సేవలు అభినందనీయమన్నారు. సీనియారిటీపై పులి చింతల డిప్యూటీ తహశీల్దార్ బదిలీ అయినప్పటకీ తన పూర్తి బాధ్యతలు క్రోసూరులో నిర్వహించారన్నారు. కార్య క్రమంలో డిటి కె.శ్రీనివాసరావు, రెవెన్యూ సంఘం అధ్య క్షుడు పేరయ్య, పంచాయతి విస్తరణాధికారి శివరామయ్య పాల్గొన్నారు

పిటిజి ప్రిన్సిపాల్ గా ఉయ్యాల రోహిణి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని పిటిజి (బాలుర) పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా శనివారం ఉయ్యాల రోహిణి బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు పనిచేసిన జాన్సన్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

జిజిహెచ్‌లో మరో మూడు ఔషధ దుకాణాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఇప్పటివరకు ఒకే మెడికల్ స్టోర్ ఉండటం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు నూతనంగా మార్పులు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో లో వివిధ విభాగాల వైద్యులతో శనివారం ఆయన సమీక్ష చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి లో ఒకే మెడికల్ స్టోర్ ఉండటం వల్ల సిబ్బంది సకాలంలో వార్డుల్లో మందులను తీసుకుని వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మెడికల్ స్టోర్ నుంచి మందులను తీసుకుని వెళ్లాలంటే స్టోర్ వద్ద గంటల కొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. దానివల్ల రోగులకు సేవలు అందించే విషయం లో తాత్సారం జరుగుతుంది. ఈ విధానం గత 40 సంవత్సరాల నుంచి కొనసాగుతుంది. ఈ విధానం లో మార్పులు తీసుకుని రావాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక నుంచి ఆసుపత్రి ప్రాంగణం లోనే మూడు మెడికల్ స్టోర్ లను ఏర్పాటు చేసి సకాలంలో మందులను వార్డుల్లోకి పంపించాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనివల్ల సిబ్బందికి దూరాభారం తగ్గడమే కాకుండా రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండేందుకు అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. ఆసుపత్రి లోని నాట్కో , పొదిల ప్రసాద్ బ్లాక్ లో , మూడోది కొత్తగా నిర్మాణం కానున్న ఎం సి హెచ్ బ్లాక్ లో మందుల స్టోర్ లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఆయన చెప్పారు. దీనిపై వివిధ విభాగాధిపతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని అయన తెలిపారు.



మాట్లాడుతున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్



మంగళగిరిలో భారీగా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నగరంలో శనివారం రాత్రి భారీగా మద్యం సీసాలు పట్టుపడ్డాయి. నగరంలోని సెబ్ అధికారులు చేపట్టిన దాడుల్లో మంగళగిరి కాండ్రు వారి వీధిలోని ఓ నివాసంలో 9లక్షల79వేల విలువైన 136 క్వార్టర్ మద్యం సీసాల కేసులు బయటపడ్డాయి. ఘటనపై సబ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

ఎగ్జిట్‌పోల్స్‌పై ఉత్కంఠ

టివీలకు అతుక్కుపోయిన జనం

ప్రజాశక్తి-తాడేపల్లి

సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. ఎగ్జిట్ పోల్స్ శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచే మొదల య్యాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజల్లోనూ నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో ఏ పార్టీకి అధికారం వస్తుంది, ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు అనే దానిపై వివిధ రకాల ఛానల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో ఓటర్ల గుండె అధికంగా కొట్టుకుంది. ఒక ఛానల్ కూటమి అధికారంలోకి వస్తుందని చెబుతుంటే, మరో ఛానల్ వైసిపి అధికారంలోకి వస్తుందని తాము చేసిన సర్వేలు, అంచనాలతో సహా వివరిస్తున్నాయి. దీంతో ఎటూ తేల్చుకోలేక ప్రజలు ఏమవుతుందో, ఎవరు వస్తారోనని ఆలోచన, టెన్షన్ పెరిగిపోయింది. మాజీ సిఎం తనయుడు నారా లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరిలో ఎగ్జిట్ పోల్స్ మరింత ఉత్కంఠతను రేపుతున్నాయి. కొన్ని ఛానల్స్ లోకేష్ 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తాడని చెబుతుంటే, మరికొన్ని స్వల్ప మెజార్టీతోనైనా (ఐదు వేలు) బయట పడతాడని చెబుతున్నాయి. దీంతో మంగళగిరిలో లోకేష్ గెలుపు ఖాయమనే వాదన వినిపిస్తుంది. ఎగ్జిట్ పోల్స్ పట్ల ప్రజలు అమితాశక్తి కనబరుస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 2,50,742 మంది ఓటర్లు ఉన్నారు. 300 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఓటర్ల ఉత్కంఠతకు తెరదించాలంటే నాల్గో తేదీ వరకు ఆగాల్సిందే.


మంగళగిరిలో


తెనాలిలో నిర్వహించిన ర్యాలీలో పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది

మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలోని వివిధ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో శనివారం మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీలు నిర్వహించారు. మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఏటా జూన్ నెలలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తారు. మలేరియా నిర్మూలనపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. గుంటూరు జిల్లా ఇన్చార్జి మలేరియా అధికారి ధరావత్ రాజునాయక్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్త ఆరోగ్య సమతుల్యత సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేద్దామని భారత దేశ సంకల్పాన్ని నెరవేర్చే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దివి కిషోర్ కుమార్ మలేరియా వ్యాప్తిని, దానిని అరికట్టే విధానాలను వివరించారు. డాక్టర్ బిబి జాన్, డాక్టర్ మోనిక కుమార్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ దేవిక వాణి, డాక్టర్ మహిత, వి పున్నారెడ్డి, ఎస్ ఉమాకాంత్, ఎ బాలచంద్రమౌళి, జి రవికుమార్, డి మల్లేశ్వరరావు, డి శ్రీనివాసరావు, టి శివరామ ప్రసాద్, పుష్పలత, రషీద్, నవీద్, రత్నాకర్, భాషిత్ పాల్గొన్నారు

ప్రజాశక్తి మంగళగిరి :మలేరియా మాసోత్సవాలు శనివారం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారి శ్రీమన్నారాయణ ప్రారంభించి మాట్లాడుతూ నివాసాల వద్ద నీరు నిలవ లేకుండా చేసుకొని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచన చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఏం సాగర్, టీ సైదులు, హెల్త్ అసిస్టెంట్లు నరసింహారావు, వాసు, మూర్తి పాల్గొన్నారు.

ఆళ్ల దంపతులకు ఆదర్శ దంపతుల పురస్కారం

ప్రజాశక్తి తెనాలి



అంతర్జాతీయం దంపతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గత నెల 30న హైదరాబాద్‌కు చెందిన తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక సంస్థ వాట్సాప్ వేదికగా 'ఆదర్శ దంపతులు' శీర్షికన నిర్వహించిన తెలుగు వచన కవితల పోటీలలో పాల్గొన్న పట్టణానికి చెందిన కవి, రచయిత ఆర్టీసీ కండక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు రాసి పంపిన 'ఆదర్శ దాంపత్యం' కవిత ఉత్తమ కవితగా న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారని, ఈ సందర్భంగా నిర్వాహక సంస్థ ఆళ్ల నాగేశ్వరరావు, సుజాత దంపతులకు ఆదర్శ దంపతుల పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు పి. ఆర్.యస్.యస్. యన్ మూర్తి, ప్రధాన కార్యదర్శి మోటూరు నారాయణ రావు వెల్లడించినట్లు ఆళ్ళ తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులతో పాటు ప్రధాన సలహాదారులు కీలపర్తి దాలినాయుడు, ఎపి మహిళా విభాగం అధ్యక్షురాలు డా. బి.హెచ్.వి రమాదేవి సంస్థ కార్యవర్గ సభ్యుల సంతకాలతో కూడిన ఆదర్శ దంపతులు పురస్కార పత్రాన్ని ఆళ్ల నాగేశ్వరరావు శనివారం వాట్సాప్ వేదికగా అందుకున్నట్లు తెలిపారు.


ఆశ బేగం, ఖలీల్ బేగ్ దంపతులను పరామర్శిస్తున్న మనోహర్

రోడ్డు ప్రమాద మృతుల బాధిత కుటుంబానికి నాదెండ్ల పరామర్శ

ప్రజాశక్తి తెనాలి

ఇటీవల హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతిచెందిన ఘటనపై మాజీ స్పీకర్, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ స్పందించారు. స్థానిక గాంధీనగర్ లెనిన్ రోడ్డులో నివాసముండే ఆశా బేగం, ఖలీల్ బేగ్ దంపతుల కుమారులు మహమ్మద్ హుస్సేన్ బేగ్(22), మహ్మద్ ఇస్మాయిల్ బేగ్(19) ఇటీవల బైక్ అదుపుతప్పి హైదరాబాదులో ప్రమాదానికి గురై మతి చెందిన సంగతి తెలిసిందే. ఇరువురు కుమారులను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను నాదెండ్ల మనోహర్ పరామర్శించారు.ఆయనను చూడగానే కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లి, ప్రమాదవశత్తు ఇరువురు మతి చెందటం అత్యంత బాధాకరమన్నారు. పగ వారికి కూడా ఇలాంటి పరిస్థితి ఉండకూడదని, అధైర్య పడవద్దని, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వ్యక్తిగతంగా రూ .20వేలు నగదును ఆర్థిక సాయంగా అందించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో సేంద్రియ సాగు విజయవంతం

ప్రజాశక్తి-గుంటూరు

సేంద్రియ వ్యవసాయంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించగలిగితే ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చని రిటైర్డ్ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.రామచంద్రం అన్నారు. శనివారం రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ సాగు విధానం, కషాయాలు, మిశ్రమాల తయారీతో పాటు రైతులు పండిరచిన వ్యవసాయ దిగుబడులకు విలువ జోడింపు వంటి అంశాలపై గుంటూరు జిల్లా, పుల్లడిగుంట దగ్గరలో కొర్నెపాడు గ్రామంలోని రైతునేస్తం ఫౌండేషన్‌లో జరుగుతున్న మూడు రోజుల రైతు శిక్షణా కార్యక్రమంలో ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో రామచంద్రం, డిపిఎం కె.రాజకుమారి, సేంద్రియ రైతు శివనాగమల్లేశ్వరరావు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. రామచంద్రం మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని, కాబట్టి అందుకు ప్రత్యామ్నాయంగా సేంద్రియ సాగు లేదా ప్రకతి సాగును రైతులు మొదలు పెడుతున్నారన్నారు. సేంద్రియ, ప్రకతి సాగులో దేశీయ జాతి ఆవుల యొక్క పేడ, మూత్రాలతో పాటు వేపాకు, సీతాఫలం ఆకు, కానుగ ఆకు, జిల్లేడు ఆకు, వావిలాకు, ఉమ్మెత్తాకు లాంటి వివిధ రకాల ఆకులతో పాటు వెల్లుల్లి, పచ్చిమిర్చి, పొగాకు పొడి లాంటి వాటిని కలిపి అనేక రకాల కషాయాలు, ద్రావణాలు తయారు చేసుకుని పంటలపై ఉపయోగించి పంటలను ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా చీడ పీడల నుండి పంటలను కాపాడుకోవచ్చు. వివిధ రకాల కషాయాల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా చూపిస్తూ వీటి గురించి సేంద్రియ రైతు శివనాగమల్లేశ్వరరావు వివరించడం జరిగింది. శిక్షణలో భాగంగా ఫౌండేషన్‌లో ఏర్పాటు చేసిన గోశాల, కట్టెగానుగతో నూనె తీసే ప్రక్రియ, వానపాముల ఎరువు, ఘనజీవామతం తయారీ విధానం ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. రాబోయే రెండు రోజులలో తేనెటీగల పెంపకం, బిస్కెట్లు, టమాట సాసు, చిరుధాన్యాలతో వంటకాలు లాంటి వాటిని ప్రత్యక్షంగా చూపించడంతో పాటు రైతుల పంటలకు విలువ జోడిరపుపై అవగాహన కల్పిస్తారు.


మాట్లాడుతున్న రామచంద్రం

పరిశ్రమ అభివృద్ధికి సినీ ప్రముఖులు కృషి చేయాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్



క్రియాశీల రాజకీయాల్లో ప్రాముఖ్యత కల్గిన సిని ప్రముఖులు బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, పోసాని కృష్ణ మురళి ఎపి సిని పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని మా ఎపి వ్యవస్థాపకులు, సిని దర్శకుడు దిలీప్ రాజా అన్నారు. స్థానిక పెదరావూరు స్టూడియోలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాల్లో స్టూడియోలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిని పరిశ్రమకు 60 శాతం రెవెన్యూ అందిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం షూటింగ్‌లు చిత్రీకరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రజల ఓట్లు, రెవెన్యూ కావాల్సిన చిత్రసీమ ప్రముఖులకు పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. నటుడు మిలిటరీ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సినినటులు పోసాని కృష్ణ మురళి ఏనాడు పరిశ్రమ అభివృద్ధిపై మాట్లాడకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంబంధిత పదవుల్లో ఉన్న వ్యక్తులు ఆయా శాఖల అభివృద్ధిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని సిని నిర్మాత చదలవాడ హరి బాబు విమర్శించారు. సమావేశంలో సహాయ దర్శకులు వెంకి రావణ్, ఇంటూరి విజయభాస్కర్, నటుడు అమీర్ చౌదరి పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో హనుమాన్ జయంతి ఉత్సవం


ప్రజాశక్తి-గుంటూరు :వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ హనుమాన్ జీవిత చరిత్ర నుంచి కమ్యూనికేషన్ స్కిల్స్, ఎదుటివారిని మెప్పించే నైపుణ్యం, విధేయత, నమ్మకం, విశ్వసనీయతతో ఎలా ఉండాలో నేర్చుకోవచ్చున్నారు. లావు శ్రీకష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆధునిక భావితరానికి చక్కని మార్గదర్శి అయిన హనుమంతుని జీవితాన్ని అధ్యయనం చేసిన వారికే ఆయన గొప్పతనం తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో నూతన స్టార్టప్ యజమానులకు చెక్కులు పంపిణీ

ఘనంగా ఫ్యూచర్ ఫోర్జ్ స్టార్టప్ మహోత్సవ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఫ్యూచర్ ఫోర్జ్ స్టార్టప్ మహోత్సవ్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్ధసారథి వర్మ మాట్లాడుతూ భారతదేశంలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకత యొక్క ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి ఫ్యూచర్ ఫోర్జ్ స్టార్టప్ మహోత్సవ్ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో దేశవ్యాపితంగా నూతన ఆవిష్కరణలు చేపట్టినవారికి నిధులు ఇచ్చేందుకు ఆవిష్కరణలు చేపట్టిన వారిని ధరఖాస్తులు చేసుకోమని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కెఎల్ యు లో ఉన్న ఎసిఐసి వారు ప్రకటన జారీ చేశారని విసి పార్ధసారధివర్మ తెలిపారు. దీంతో దేశ వ్యాప్తంగా ఎనిమిది వందల ధరఖాస్తులు వచ్చాయన్నారు. వారిలో కంపెనీ రిజిస్ట్రేషన్ , కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న ఆయా స్టార్టప్ లకు నిధులు మంజూరు చేయవచ్చునని ఇంక్యుబేటర్ సీడ్ మేనేజ్ మెంట్ కమిటీ సూచనల మేరకు కెఎల్ యు లో ఉన్న ఎసిఐసి కమిటీ వారు అర్హత సాధించిన విజేతలకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెఎల్ యు వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్ధసారథి వర్మ చేతుల మీదుగా అర్హులైన నూతన స్టార్టప్ యజమానులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్ మాట్లాడుతూ యుక్తి, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ అనే రెండు కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు గ్రాస్ రూట్ ఇన్నోవేటర్స్ ఐడియాథాన్ లు అనే మూడు పథకాల నుండి స్టార్టప్‌లకు మొత్తం రు. 45 లక్షలు నిధులను పంపిణీ చేసినట్లు తెలిపారు. యువత ఉద్యోగాల కోసం తిరగడానికి స్వస్తి పలికి పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగాలని పిలుపునిచ్చారు. సరికొత్త ఆలోచనలకు కేంద్ర ప్రభుత్వం కెఎల్ యులో ఉన్న ఎసిఐసి అనే విభాగం ద్వారా నూతన ఆవిష్కరణలు చేపట్టిన వారిని ప్రోతసహిస్తుందని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించి వారికి కూడా నిధులను మంజూరు చేయడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ప్రోఫెసర్ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కుర్రా రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్, డాక్టర్ సిఐఐఇ డైరెక్టర్ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.



డి.ఎడ్ పరీక్షల ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

డి.ఎడ్ ద్వితీయ సంవత్సరం 2022-24 రెగ్యులర్, 2020-22, 2021-23 ప్రైవేటు బ్యాచ్‌లకు సంబంధించి ఈ ఏడాది జనవరిలో జరిగిన పరీక్ష ఫలితాలు ప్రకటించటం జరిగిందని డిఇఒ పి.శైలజ, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ కె.వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మార్కుల జాబితా ఞఞ.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు చెప్పారు. రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు జూన్ 10వ తేదీ వరకూ ప్రతి సబ్జెక్టుకు రూ.500ల చొప్పున నేరుగా ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్‌కు చెల్లించాలని తెలిపారు.

సిఎం జగన్‌కు ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి స్వాగతం

ప్రజాశక్తి మంగళగిరి



విదేశీ పర్యటన ముగించుకుని శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ఘన స్వాగతం పలికారు. ప్రజలందరి దీవెనలతో అధికారంలోకి రాబోతున్నాం అని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న జగనన్న కు ముందుగా బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు.

నూతన డిఎస్‌డిఒగా నరసింహారెడ్డి



ప్రజాశక్తి-గుంటూరు :జిల్లా క్రీడాప్రాధికార సంస్థ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా పి.నరసింహారెడ్డి శనివారం స్థానిక బిఆర్ స్టేడియంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం క్రీడా శిక్షకులను, సిబ్బందిని కలిసి క్రీడలు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి చేస్తూ తమ వంతు సహకారం అందజేస్తామని తెలియజేశారు.

లాసెట్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్రంలో జూన్ 9న జరగబోయే లా ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులకు గుంటూరులోని జెసి కాలేజి ఆఫ్ లా కాలేజిలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 25 సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తమ కాలేజిలో ఉచిత శిక్షణ ఇస్తున్నామని, ఈ ఉచిత శిక్షణ ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. కావున లాసెట్ రాబోయే అభ్యర్థులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రారంభిస్తున్న థామసయ్య తదితరులు



ఇన్నర్ రింగురోడ్డులో రోలర్ స్కేటింగ్ రింక్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని విజయ్ డిజిటల్స్ వద్ద శరత్ రోలర్ స్కేటింగ్ అకాడమీ వారిచే నూతనంగా డాక్టర్ డి.భగీరధ్‌కుమార్ రోలర్ స్కేటింగ్ రింక్‌ను ఆర్ఎస్ఎఫ్ఐ, ఆర్ఎస్ఎజి సహకారంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎపిఆర్ఎస్ఎ జనరల్ సెక్రెటరీ పి.థామసయ్య, ఆర్ఎస్ఎకెడి చైర్మన్ డాక్టర్ డి.దుర్గాప్రసాద్, ఆర్ఎస్ఎజి ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. థామసయ్య మాట్లాడుతూ చీఫ్ కోచ్ ఇనమకాని శరత్‌కుమార్, కోచ్ రోసారియో అరుణ్‌బాబును ఉపయోగించుకొని స్కేటర్లు అందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ఐ కోశాధికారి డాక్టర్ డి.భగీరధ్, ఆర్ఎస్ఎజి అధ్యక్షులు సి.నీలిమ, కోశాధికారి జాస్తి హరిబాబు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులను శరత్, అరుణ్‌బాబు, రాహుల్, తల్లిదండ్రులు సత్కరించారు.



విజయం సాధించిన గుంటూరు జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

ఓవరాల్ ఛాంప్ గుంటూరు జట్టు

ప్రజాశక్తి మంగళగిరి :మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్డులో ఈద్గా షాదిఖానలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఫిట్ జోన్ జిమ్ మంగళగిరి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. శుక్రవారం రాత్రి ముగింపు సభ బహుమతి ప్రధానోత్సవం గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు , ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని శనివారం తెలిపారు. ఓవరాల్ టీం ఛాంపియన్షిప్ గుంటూరు జిల్లా జట్టుకు బహుమతి దక్కినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అండ్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ ఎన్ సి మోహన్, టిడిపి నాయకులుపోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, దామర్ల రాజు, జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్, డి ఎస్ టి ఓ జి వెంకటేశ్వర్ రావు, నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్, పి జాన్సన్, పట్టణ ప్రముఖులు సంక బాలాజీ గుప్తా, కే కే ఎల్ వి ప్రసాద్, అనిల్ చక్రవర్తి, అన్నే రత్న ప్రభాకర్, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మద్ది ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ పాల్గొన్నారు. విజేతలకు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు.

4న డ్రోన్లు ఎగురవేత నిషేధం : పల్నాడు జిల్లా ఎస్పి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామ పరిధిలో గల జె.ఎన్.టి.యు కళాశాలలో ఈ నెల 4 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా కౌంటింగ్ రోజున కౌంటింగ్ కేంద్రం వద్ద, పల్నాడు జిల్లాలో ఎక్కడ కూడా డ్రోన్స్ ఎగరవేయడానికి ఎవరికి అనుమతి లేదని పల్నాడు ఎస్పీ మల్లిక గర్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రజల యొక్క శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని అవాంఛనీయ సంఘటనలు నివారించడంలో భాగంగా కౌంటింగ్ రోజున జిల్లా వ్యాప్తంగా డ్రోన్లను ఎగరవేయడం నిషేధించనున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా డ్రోన్లను ఎగరవేస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేలా ప్రజలు ప్రధానంగా మీడియా సహకరించాలని ఎస్పీ కోరారు.

ఏజంట్లకు బ్రీత్ అనలైజర్ పరీక్ష

నరసరావుపేట మండలంలోని జె.ఎన్.టి.యు కళాశాలలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు హాజరయ్యే ఏజంట్లు ముందు రోజు కౌంటింగ్ ప్రక్రియ రోజు ఎటువంటి మత్తు పదార్థాలు (మద్యం ఖైని పొగాకు మిళిత) సేవించడం నమలడం వంటివి చేయరాదని పల్నాడు ఎస్పీ మల్లిక గర్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు హాజరయ్యే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని కౌంటింగ్ కేంద్రం వద్ద బ్రీత్ అనలైజర్ పరీక్ష చేస్తామని ముందు రోజు మద్యం సేవించినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షలో తేలితే కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేది లేదన్నారు. మత్తు పదార్థాలు నమలడం కలిగి ఉండరాదన్నారు. కౌంటింగ్ వెళ్లే ఏజంట్లు గమనించాలని సూచించారు.

కౌంటింగ్‌కు మొదలైన కౌంట్ డౌన్

48 గంటల్లో తేలనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు - గెలుపు ధీమాలో ఆయా పార్టీల అభ్యర్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు గడువు సమీపిస్తున్న కొద్ది అందరిలోనూ ఉత్కంఠ పెరుగుతోంది. ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలపై చర్చే. ఏ ఇద్దరూ కలిసినా టీ దుకాణాల వద్ద గ్రామాలలో రచ్చ బండ వద్ద విజయం ఎవరిని వరిస్తుందనే అంశంపైనే చర్చ జరుగుతుంది. గత నెల 13 న పోలింగ్ పూర్తయిన మరుసటి రోజు నుండి తమకు అనుకూలించిన ప్రాంతాలు, ఓట్ల సరళిని క్షేత్రస్థాయిలో లెక్కలు వేసుకుంటూ గెలుపు దీమాతో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల భవితవ్యం 2 రోజులలో తేలిపోనుంది. నరసరావుపేట పార్లమెంట్ స్థానంలో ప్రధాన పార్టీల నడుమ పోటీ పోటాపోటీగా ఉండడం జిల్లా వ్యాప్తంగా 86.06 శాతం పోలింగ్ నమోదు కావడం ఎవరికి మేలు జరుగుతుందో ఎవరికి నష్టం జరుగుతుందోనన్న చర్చ సాగుతోంది.

వైసిపి కేవలం నగదు బదిలీ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చిందని విభజన హామీల సాధన, పోలవరం, అమరావతి రాజధాని అభివద్ధి, పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారని వ్యవసాయ రంగానికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేసిన మోసాలు అన్నీ టిడిపి జనసేన బిజెపి కూటమికి కలిసి వస్తాయని దీంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన మహిళలకు ఆర్థిక సాయం నిరుద్యోగ భతి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత వంటి అంశాలు కలిసి వస్తాయని కూటమి నేతలు ఆశాభావంతో ఉన్నారు.

గత 5 ఏళ్ల కాలంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన 98 శాతం హామీలు అమలు చేశామని కరోనా సమయంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల పంపిణీ అపలేదని సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తప్పనిసరిగా మహిళల ఓట్లు తమ పార్టీకి అనుకూలిస్తాయని వైసిపి ధీమాగా ఉంది. పోలింగ్ శాతం అంచనాతో పాటు మహిళల ఓట్లపై వైసిపి నేతలు నమ్మకాన్ని పెట్టుకున్నారు. ఆయా పార్టీల నాయకుల ద్వారా మండలాల వారీగా పోలైన ఓట్ల వివరాలు తెలుసుకున్న అభ్యర్థులు ఎక్కడ అనుకూలం ఉంటుంది ఎక్కడ నష్టపోయామనే అంచనాలు వేసుకుంటున్నారు. మరో 48 గంటలో ఓట్ల లెక్కింపు జరుగనున్న నేపథ్యంలో గంటలను నిముషాలలో లెక్కలు వేసుకుంటున్నారు. వచ్చే ఫలితాలతో ఎవరి భవితవ్యం ఎలా ఉంటుందో తేలనుంది.



కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న పల్నాడు ఎస్పీ మల్లిక గర్గ్

ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాగనుందిలా

ఈవీఎం లను స్ట్రాంగ్ రూమ్ నుంచి టేబుళ్ల వద్దకు తీసుకురాగానే వేసిన సీల్ కౌంటింగ్ సూపర్వైజర్ పరిశీలించి కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ తెరుస్తారు. అనంతరం ఓట్లలెక్కింపు చేపడతారు. చిలకలూరిపేట నియోజకవర్గ నుంచి తొలి ఫలితం వెలువడుతుంది. అధికంగా పోలింగ్ కేంద్రాలు ఉన్న గురజాల నియోజకవర్గం ఫలితం చివరగా వస్తుంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా1929 పోలింగ్ కేంద్రాల్లో 14,86, 594 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రికార్డు స్థాయిలో 86.06 శాతం పోలింగ్ నమోదయింది. చిలకలూరిపేట 238 పోలింగ్ కేంద్రాలు 18 రౌండ్లు,నరసరావుపేట 245 పోలింగ్ కేంద్రాలు 18 రౌండ్లు, పెదకూరపాడు 266 పోలింగ్ కేంద్రాలు 19 రౌండ్లు,సత్తెనపల్లి 274 పోలింగ్ కేంద్రాలు 20 రౌండ్లు, వినుకొండ 299 పోలింగ్ కేంద్రాలు 22 లెక్కింపు రౌండ్లు, మాచర్ల 299 పోలింగ్ కేంద్రాలు 22 లెక్కింపు రౌండ్లు,గురజాల 304 పోలింగ్ కేంద్రాలు 22 రౌండ్లు, పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపులకు 18 టేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నారు.ఓట్ల లెక్కింపునకు ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం 14 మంది చొప్పున 7 నియోజకవర్గాలకు 98 టేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. పార్లమెంట్ స్థానానికి 98 టేబుళ ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో టేబుల్ వద్ద ఒక పరిశీలకునితో కలిపి ముగ్గురు ఉద్యోగస్తులను నియమించారు. మొత్తం ఓట్ల లెక్కింపు నకు సంబంధించి మొత్తం 700 మంది ఉద్యోగులను నియమించారు. పోలింగ్ కేంద్రంలో పోలైన మొత్తం ఓట్ల సంఖ్య ఒక్కొక్క అభ్యర్థికి, కౌంటింగ్ ఏజంట్లకు కనిపించేలా చేస్తారు. ఓట్ల లెక్కింపుకు 48 గంటలు మాత్రమే సమయం ఉంది. వచ్చే మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఒక్కో రౌండ్ 20 నిమిషాల నుంచి 30 నిముషాల సమయం పడుతుంది. మధ్యాహ్నం సమయానికి దాదాపు ఏ అభ్యర్థి ముందంజలో ఉన్నారో తేలిపోగా సాయంత్రానికివిజేతల వివరాలు అధికారికంగా విడుదల చేస్తారు.

కార్డన్ సెర్చ్ లో 25 వాహనాలు సీజ్

ప్రజాశక్తి తెనాలి :ఎన్నికల కౌంటింగ్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎలాంటి అల్లర్లకు ఆస్కారం లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తారు. పట్టణ టూ టౌన్ పరిధిలో సీఐ సుధాకర్ సారథ్యంలో శనివారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. సంబంధిత పత్రాలు లేని 25 మోటారు బైకులను సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. తనిఖీలలో టూ టౌన్ సిఐ సుధాకర్ తో పాటు ఒన్ టౌన్ సిఐ ఎం దశరథ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు సీజ్ చేసిన వాహనాలు

ప్రజాశక్తి -పొన్నూరు: ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో అల్లర్లు, హింసాత్మక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ స్టేషన్ సి ఐ పి. భాస్కర్ హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల సందర్భంగా పొన్నూరు పట్టణంలో సంజీవ్ నగర్ కాలనీలో శనివారం అర్బన్ పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే సమాచారాన్ని అర్బన్ పోలీస్ స్టేషన్లకు తక్షణమే అందించి సహకరించాలని కోరారు. టౌన్ ఎస్ఐ రాజ్ కుమార్, పఠాన్ మహబూబ్ సుభాని మరియు సిబ్బంది పాల్గొన్నారు